నిర్మాణాత్మక మూల్యాంకనం – II
10 వ తరగతి – తెలుగు

మార్కులు : 20
సమయం : 1 గంట

జెడ్.పి.హెచ్.ఎస్,ఎస్.అన్నవరం.

I అవగాహన – ప్రతిస్పందన 4 మా.

అ కింది పద్యాన్ని చదివి ప్రతిపదార్థాన్ని రాయండి.

నీరము తప్తలోహమున నిల్చియనామకమై నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోఁ బడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధమ మధ్యము నుత్తము గొల్చువారికిన్.

II వ్యక్తీకరణ – సృజనాత్మకత 8 మా.

అ లఘు రూప ప్రశ్నలు 2×2 = 4

1. "వివేక హీనుడైన ప్రభువును సేవించుట కంటె వనవాస ముత్తమం" – దీని ఔచిత్యాన్ని గురించి రాయండి.
2. ధర్మవర్తనులను నిందించుట వలన ప్రయోజనం లేదు అనే విషయాన్ని సోదాహరణంగా రాయండి.

ఆ. వ్యాసరూప ప్రశ్న 1×4 = 4

1. మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా? ఎందుకు?

III భాషాంశాలు (బహుళైచ్ఛిక ప్రశ్నలు) 8×1 = 8 మా॥

1. మిత్రుల మర్మము తెలుపరాదు. గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి. ( )
అ) యంత్రం ఆ) రహస్యం ఇ) కీర్తి ఈ) గుణం

2. శాస్త్రమును అతిక్రమిస్తే ఎవరికైన శిక్ష తప్పదు – గీత గీసిన పదానికి వికృతిని గుర్తించండి. ( )
అ) శాసనం ఆ) రూలు ఇ) మర్యాద ఈ) చట్టము

3. పున్నామ నరకం నుండి రక్షించే వాడు – వ్యుత్పత్త్యర్థ పదం గుర్తించండి. ( )
అ) కుమారుడు ఆ) తనూజుడు ఇ) పుత్రుడు ఈ) సుతుడు.

4. కాకి పయోనిధి లో రెట్ట వేస్తే ఏమవుతుంది? – గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి. ( )
అ) కడలి, సాగరం ఆ) కొలను, సరస్సు ఇ) నది, తటాకము ఈ) చెరువు, మడుగు.

5. 'ముత్తెపు సరులు' – సంధిని విడదీయండి. ( )
అ) ముత్తెం + సరులు ఆ) ముత్తెం + చరులు ఇ) ముత్తెము + సరులు ఈ) ముత్తెపు + సరులు

6. సంభావన పూర్వపద కర్మధారయానికి ఉదాహరణం ఏది? ( )
అ) పదాబ్జములు ఆ) చంపకవతి పట్టణం ఇ) మామిడిగుజ్జు ఈ) మృదు మధురం.

7. తనదేశంబు స్వభాష నైజ మతమున్ అస్మత్సదాచారముల్ – ఇది ఏ పద్య పాదము? ( )
అ) మత్తేభం ఆ) శార్దూలం ఇ) చంపకమాల ఈ) ఉత్పలమాల

8. నీ కరుణా కటాక్ష వీక్షణముల కై ఎదురు చూస్తున్నాము – ఇందు గల అలంకారమేది? ( )
అ) ఛేకానుప్రాస ఆ) యమకం ఇ) అర్థాంతరన్యాస ఈ) వృత్త్యనుప్రాస